


# మమత

'కౌష్ణలి'

నీలాకాశం. చుక్కలు మిణుకు మిణుకుమంటున్నాయి. తారను చేరాలనే తొందరలో ఏమో చంద్రుడు మబ్బుతునకలను తప్పించుకుంటూ తొందర తొందరగా పరుగులు పెడుతున్నాడు. మేమేనా తక్కువ తిన్నది?... అన్నట్లు మేఘమాల అతడివెన్నంటింది. నెమ్మదిగా వీస్తున్న పిల్లవాయువులు పరాచికాలాడుతున్నాయి.

ఆకాశాన్ని పరీక్షగా చూస్తున్న లీల మెల్లగా ప్రక్కకు ఒత్తిగిలింది. పూర్ణ చంద్రుని కాంతిలో దాని కంటిలోని నీరు మంచి ముత్యంలా తళుక్కుమంది. కిర్రుమంటూ నులకమంచం సంగీతం పాడింది. ఆ చిన్నారి మనస్సు చెప్పలేని ఆవేదనతో కుమిలిపోతోంది. మోయలేని ఆవేదనతో వి[illegible] పోయింది.

ఏడ్పు, ఏడ్పు కళ్ళు ఎర్రమందారాలా వాచాయి. నిద్రపట్టక ఒక్కసారి గట్టిగా కళ్ళుమూసుకుంది. విపరీతంగా మంటలు పుట్టాయి. అదేమి లెక్కచేయలేదు. దాని ఈ దీన మనస్థితికి కారణం ఒక్కటే ... అదే ... అమ్మకు నేనంటే ఎందుకు అంత కోపం? ఇది ఆ పసిమనస్సుకు అంతుపట్టని సమస్య.

ప్రక్కకు తిరిగి చూచింది లీల. అమ్మ, అక్కయ్యలూ తమ్ముడూ అంతా గాఢ నిద్రలో వున్నారు. అందరి మధ్య వుండికూడా ఒంటరిగా ఫీలయింది. విడిరాని సమస్యలతో నలిగిపోయేదాని మనస్సు నిద్రపోవటానికి ఇచ్ఛగించలేదు.

వద్దన్నా, వినకుండా పాత గ్రామఫోన్ రికార్డులో పాటలు దానికి కొన్ని మాటలు జాగ్రదావస్థలో సైతం వినిపిస్తూనే వుంటాయి.

... శని ముఖంతో పొద్దున్నే నా ఎదురుగుండా రాకు.

నీతోనే ఈ ఇంటికి శని పట్టుకుంది! వచ్చిన సంసారంలో సుడిగాలిలా దాపురించావు. అందరి ఉసురూ పోసుకున్నావు. ఇంత పాపం ఒడిగట్టుకునేబదులు చావరాదూ?

ఎనిమిదేళ్ళ వయస్సులోనే లీల మనస్సు రాటుదేలిపోయింది. దానికి ఈ మాటలు వినటం పుట్టిన దగ్గరనుండీ అలవాటే. కాని అవి తన్నుద్దేశించే అని చాలాకాలానికి తెలుసుకుంది. వాటి అర్థం ఎపుడు తెలిసిందో గుర్తులేదు. కానీ ఈమధ్య అవి వింటోంటే బాధగా ఉంటోంది. నిగ్రహించుకున్నా ఏడుపు ఆగటంలేదు.

అమ్మ తన్నే ఇలా ఎందుకు అంటోంది? దీర్ఘాలోచనలో మునిగిపోయింది లీల.

అమ్మ తరచూ మామయ్యతోనూ పక్కింటి సుబ్బమ్మగారితోనూ అనేమాటలు లీలకు మెదిలాయి.

తాము ఒకప్పుడు మంచిస్థితిలో ఉన్నవాళ్ళట. తమ కుటుంబం చితికిపోయి ఈ స్థితికి వచ్చిందట. దీనికంతకూ నేనే కారణం అని అమ్మ అభిప్రాయం.

తను కడుపునపడిన ఏడాది... నాన్నకు బట్టల వ్యాపారంలో పెద్ద నష్టం వచ్చిందట. దాంతో ఉన్న పదెకరాలు తుడిచిపెట్టుకుపోయిందట. అప్పటికి తన ముగ్గురక్కలూ చాలా చిన్నవాళ్ళట.

ఇది చాలదన్నట్లు అమ్మ తన్ను ప్రసవించటానికి, అమ్మమ్మగారింటికి వెళ్ళినప్పుడు, ఉన్న ఇల్లుకూడా అగ్నికి ఆహుతి అయిందట.

వ్యాపారంలో నష్టం రావటానికీ, ఇల్లు తగలబడటానికి, తనకూ గల సంబంధం ఏమిటో. బుర్ర బద్దలు కొట్టుకున్నా లీలకు అర్థంకాలేదు. కనులు తెరవని పసిగుడ్డుగా ఉండి తాను చేసిన పాపం ఏమిటో ఆ పసిమనస్సుకు అంతుపట్టని విషయం.

విధి వక్రిస్తే తనకొట్లో, తనే గుమాస్తాపని చేయలేక, నాటుసారాను ఆశ్రయించాడు పరంధామయ్య. నాటుసారా మత్తులో ఆయన క్రమంగా పిల్లల్ని సంసార బాధ్యతల్ని మర్చిపోయాడు. తండ్రి ఇలా మారిపోవటానికి కూడా కారణం తనేనా? లీలకు జవాబు దొరకని ప్రశ్నయింది.

* * *

సన్నగా తుంపర పడుతోంది. రాత్రంతా విడవకుండా కురిసిన వానలో పరిసరాలన్నీ బురదగా తయారయ్యాయి. నూతిమెట్టుపై కూర్చుని అంట్లు తోముతున్న లీల తలెత్తి చూచింది. దాని గుండె గుభేలుమంది. ఇన్ని అంట్లు ఎప్పటికి తోమాలి? వాన గూడా ఎక్కువవుతుంది. ఎలా? బాధగా మూల్గింది మనస్సు.

ఈదురుగాలికి జుత్తంతా ముఖంపై చిందరవందరగా పడుతుంది. తలమీద చోటుచేసుకున్న చినుకులన్నీ క్రమంగా ముఖంమీదకుపడుతున్నాయి.

వెయ్యి చురుక్కుమనటంతో దాని పరధ్యాన్నమంతా ఎగిరిపోయింది. అంచువూడిపోయిన గిన్నె చివరిభాగం లోతుగా గీసుకొని దాన్ని వాస్తవానికి లాక్కువచ్చింది. చేతికిఉన్న మసిని దాటుతూ ఎర్రని రక్తం పైకిచిమ్మింది. విపరీతమైన మంటతో ఉత్తరపడింది లీల. గబగబా చేయి కడుక్కొని వేలితో రక్తంకారకుండా అదిమిపట్టి నూతిమెట్టుపై చతికిలబడింది. వాన జోరుగా కురుస్తూనే ఉంది.

వసారాలోకి వచ్చి నూతి పళ్ళెంపైపు తొంగి చూచింది సుందరమ్మ. కూతురు అలా అంట్లన్నీ ముందేసుకుని తీరిగ్గా కూర్చోవటం చూస్తే ఆవిడ కోపం తారాస్థాయి నందుకుంది.

'ఇంతసేపూ ఏం చేస్తున్నావే? ఏపని చెబితే అక్కడే పెడ్తావు... తెలివిలేదేమయినా ఉందా? పిల్లాడు ఆ వరసన ప్రొద్దున్నుండి ఏడుస్తున్నాడు. పాలు తీసుకురావాలని జ్ఞానం లేదా?' ఆమె ధోరణి అలా సాగిపోతూనే ఉంది.

తల్లి కేకలతో ఉలిక్కిపడింది లీల. పెరట్లో నుండి వచ్చే చలితోపాటు మనసులోని భయం తోడయి చేతిమంట సంగతి మర్చిపోయింది.

ఒక్కొక్క గిన్నె దాని చేతిమీదుగా కొత్త కొత్తగా [illegible] పులుముకుంటున్నాయి. మాసిపో

ఇంటికి చేరుకున్న పరంధామయ్య, అసం నంగా మనస్సులోనే గొణుక్కున్నాడు.

* * *

చలిగాలికి నరాలు జివ్వుమంటున్నాయి. ప దుకు
పడేజుత్తును విసుగ్గా వెనక్కు తోసుకుంటూ లువ
గట్టుమీద వడివడిగా అడుగులేస్తూంది లీల. ుడు
భయపెట్టే చీకటి ఆ సమయంలో దానికి ఏదో
ధైర్యాన్నిమారిపోయినట్లుంది. చీకటిగర్భంలో ంతి
కిరణంలా అది ముందుకు సాగిపోతూనే ంది.
దూరాన మిణుకు మిణుకుమంటూ ఉన్న ఎ ిక్
దీపాలు క్రమ క్రమంగా పెద్దవవుతూ . నికి
త్రోవలు చెబుతున్నట్లనిపించింది.

కాళ్ళు విపరీతంగా మంటలుపుడుతున్నా యి.
ఆకలి. దానికితోడు దాహం. భరించటం క ంగా
ఉంది హమ్మయ్య స్టేషన్ వచ్చేసింది. మంచి న్ళ
తాగవచ్చు. ఊపిరి పీల్చుకుంది లీల.

పొట్ట పట్టినన్ని నీళ్ళు తాగి కొంత విశ్రాం గా
తలఎత్తిన లీలకు గుండె గుభేల్‌మంది. . ఏ
గుండా వచ్చేది ఎవరు? పోలయ్యమామక ,
అయ్యో నన్ను చూసినట్లున్నాడు. ఇటే వస్తున కు
ఎలా? భయం భయంగా ప్రక్కనున్న గుంపు కి
చేరిపోయింది. పోలయ్యదగ్గర అయేకొద్దీ ఖం ఏ
ఎక్కువ అయింది. ఏం చేయాలో తోచటంలే .
ఎదురుగా ఖాళీగాఉన్న రైలు కనిపించింది. అప నే
అందులోకి ఒక్కొక్కరూ ఎక్కుతున్నారు. గబ
లోపలికి ఎక్కేసింది లీల.

మూలగా ఉన్న సీటుమీద ఒదిగి కూర్చు .
అది అలా ఎంతసేపు కూర్చుందో దానికేతెలియ .
పోలయ్య వచ్చి దాన్ని ఎక్కడ వెనక్కు రమ
టాడో అన్న భయం దాన్ని వదలటం లేదు. క్ర
క్రమంగా పెట్టంతా నిండిపోయింది. ఒళ్ళు విరు
చుకుంటూ బద్ధకంగా ముందుకు దారి తీసింది రైలు
అలసిన శరీరం చల్లగాలి తగులగానే నిద్రలో
జారిపోయింది.

ఏదో స్టేషన్‌లో రైలు ఆగింది. పాపం అప్పు
ఎక్కిన పెద్దమనిషికి సీటు దొరకలేదు. ఆయన
కునికిపాట్లు పడుతున్న లీల ఆపద్బాంధవిలాకనిపి
చింది. అలాగ్గా ఎత్తి దాన్ని బర్తుమీద పడుకో
బెట్టి ఆ స్థలంలో ఆయన బైఠాయించాడు.

బెర్తుపై ముడుచుకు పడుకుంది లీల. రైలు బండి సన్నని కుదుపు, లయతప్పని శబ్దం, జోల పాటను స్ఫురింపచేశాయి. ఆ పాటలో లీనమై పోయింది లీల.

తన్ను ఎవరో తట్టి లేపుతున్నారు. బద్ధకంగా కళ్ళు విప్పింది లీల. ఎదురుగా లైసెన్సు కూలి ఏదో గోలగా చెపుతున్నాడు. దానికి అర్థంకాలేదు. వళ్ళంతా సలసలా కాలిపోతోంది. భయంగా లేచి కూర్చుంది లీల.

అప్పటికి బండిలో ఎవ్వరూ లేరు. అందరూ దిగిపోవటం చూసి దానికి ఆశ్చర్యం వేసింది. లోపలంతా చిన్న చిన్న చీపుళ్ళతో ఊడ్చేస్తున్నారు. ఏదో గొణుక్కుంటూ గభాల్న క్రిందకు దించేశాడు లైసెన్సు కూలి. నుంచోలేనట్లు క్రింద కూలబడింది లీల. కళ్ళలో గిర్రున నీళ్ళుతిరిగాయి.

'ఎందయ్యో! పిల్లదానిమీద యిసురు యిసురు యాడుతున్నవే!' అంటూ చేతిలో చీపురు క్రిందపడవేసి వచ్చింది స్వీపర్.

బిత్తర బిత్తరమంటూ చూసింది లీల.

'ఏందమ్మా, ఒక్కదానివే తొంగున్నావు' ఓరూ లేరా? అబ్బో వళ్ళంతా కాలిపోతందే జొరం కాసినట్టుంది. ఇంక బండి ముందుకెల్దు. ఇక్కడే దిగిపోవాల. మీ వాళ్ళెవరన్నా నీ కోస ఎదురుతున్నారేమో చూసుకో పో!' నెమ్మదిగా బండి దించింది.

బాబోయ్. ఇంతమంది జనం, ఇన్ని రైళ్ళున్నా ఏంటి? ఇక్కడి నుండి బయటకు వెళ్ళటం ఎలా? మా యిల్లు ఇక్కడికి ఎంత దూరం వుందో? మామయ్య వాళ్ళ ఇంటికెళ్ళాలంటే ఎటు వెళ్ళాలి? ఇది మామయ్యవాళ్ళ ఊరేనా? భయంతో బిగుసుకుపోయింది లీల. దానికి ఏడవటం మినహా ఏమి చెయ్యాలో తోచటం లేదు.

చేతిలో ఒక పెద్దరొట్టె పట్టుకొని తింటూ, కులాసాగా ప్రక్కవాళ్ళతో కబుర్లు చెబుతూ ఇటే వస్తున్న స్వీపర్ దృష్టి హఠత్తుగా లీలపై పడింది.... ఈ గుంట ఇంకా ఈదేవుందే! ఇంకా ఎవరూ కనిపించలేదల్లే ఉంది. జాలితో నిండిపోయిందిదాని మనస్సు మిగిలిన రొట్టె చేతిలో పెట్టి అంది స్వీపర్. "మీ వాళ్ళెవరూ అగపడలేదా? పై కల్ల ఎతుక్కుందువురా."

రొట్టె తీసుకోవడానికి సంకోచించింది లీల. కాని ఆకలిసంకోచాన్ని జయించింది. దాన్ని ఆరగించింది లీల. వైజాక్ రైళ్ళు గజిబిజిలో దాని కళ్ళు కన్పించని మామయ్య కోసం గాలిస్తునే ఉన్నాయి.

"బ్రిడ్జిమీదనుండి క్రిందకు చూపిస్తూ. అదుగో అడకూకోనాను మళ్ళీవస్తాలే భయంనేదు" ధైర్యం చెబుతూ ఏదో పనిమీద పోయింది స్వీపర్.

బ్రెడ్ తిని కొళాయి నీళ్ళతో పొట్ట నింపుకొని వెయిటింగ్ రుమ్‌లో సిమెంటు బెంచిపై చతికిలబడింది తలంతా భారంగా ఉంది. కూర్చోవటం కష్టం అయింది. దాని అవస్థచూచి ప్రక్కనున్న ముసలమ్మ పడుకోడానికి చోటిచ్చింది. ప్రొద్దు వాలుతోంది. స్వీపర్ మళ్ళీ కన్పించలేదు. మామయ్య తప్పక కన్పిస్తాడనే ఆశ దాని మనస్సును వదలటంలేదు.

గుబులుగా లేచింది లీల. స్టేషన్‌ధాటి బయటకు వచ్చింది. మామయ్య కోసం దానికళ్ళు అన్ని మూలలా గాలిస్తున్నాయి. అది అలా ముందుకు సాగిపోతూనే ఉంది. గమ్యంలేని ఆ పయనానికి అంతం ఎక్కడో?

తిరిగి తిరిగి విసిగి పోయింది లీల. చీకట్లు ముసురుకుంటున్నాయి. ఎలక్ట్రిక్ దీపాలు తమ ప్రభావంతో రాత్రిని పగలుగా మార్చి వేస్తున్నాయి. ఏమిచేయలేని నిస్సహాయత ఏడ్పుకు నాందీ వచనం పాడింది. దానికితోడు. కనీసం ఇంటికన్నా వెళ్ళిపోవాలి అనేకోరిక. దాని మనస్సును కారణం లేని జబ్బులా క్షణ క్షణానికి తినేస్తోంది. ముందుకు వెడదామంటె మామయ్య కన్పించడు. కనీసం వెనక్కు వెడదామంటె స్టేషన్‌కూడా కన్పించలేదు. దాని ఆలోచనలు పరుగులు పెడుతున్నాయి కాళ్ళు సాగి పోతున్నాయి. గమ్యం ఎండమావిలా తయారయింది.

* * *

ప్రవాహపు హోరుకు చెవులు చిల్లులు పడుతున్నాయి. కాలిమీద తల పెట్టుకు కూర్చుంది సుందరమ్మ. చుట్టుప్రక్కల అంతా ఎడారిలా ఉంది. భీకరంగా ఆ నదిచేసే వింత శబ్దాలుతప్ప మరేమి విన్పించటంలేదు అమ్మా... అమ్మా, అన్నపిలుపు ఆ వాతావరణ గంభీరతను చెదరగొట్టింది. ఉలిక్కిపడి తల ఎత్తింది సుందరమ్మ. ప్రవాహపు ఒరవడిలో కొట్టుక పోతుంది లీల. గొంతెత్తి తన్నెపిలుస్తోంది. ఏదో చేయాలి. లీలను రక్షించుకోవాలి. నిస్సహాయత ఆమెను కదల నియలేదు. లీల పిలుపు ఆ ప్రవాహపు హోరులో జీర్ణించుకుపోయింది. ఆవేదనతో ఆమె పవాహానికి ఎదురుతిరిగింది. కాని ఫలితంశూన్యం. అణువణువు నిండిన బైంది. 'లీలా' గావు కేక పెట్టింది సుందరమ్మ.

అదిరిపడి లేచింది సుందరమ్మ. తల [illegible] పోయింది జాగ్రదావస్థలో పైతం [illegible]



"అభిప్రాయ భేదాలులేకుండా మీరిద్దరూ హాయిగా ఉండగలుగుతున్నారంటే అందులో రహస్యం ఏమిటీ...." ఒక సినిమాతార భర్తని ఒకరు అడిగారు.

"ఏముందీ.... నేను అసలు ఏవిషయం లోనూ నా అభిప్రాయం చెప్పను. అన్నీ మా ఆవిడ నిర్ణయిస్తుంది. ఆవిడ నిర్ణయాలు నేను అమలుపరుస్తాను, అంతే" అన్నాడు ఆ భర్తగారు.



ఆమెను వదలటం లేదు.

లీల పిలుపు ఆమె చెవులలో ఇంకా గింగురు మంటూనే ఉంది. పిచ్చిదానిలా చుట్టూ చూచింది సుందరమ్మ పిల్లలు, భర్త గాఢనిద్రలో వున్నారు. వాళ్ళల్లో లీల లేదనే భావం ఆమెహ దయాన్ని ముక్కలు చేస్తోంది.

గుబులుగా లేచింది సుందరమ్మ. మంచం మీద కాళ్ళ మీద తల పెట్టుకుని కూర్చున్న భార్యను చూచి విస్తుపోయాడు పరంధామయ్య.

మూగగా చూచింది సుందరమ్మ. ఆ చూపులోని అర్థం పరంధామయ్యకు అర్థం కాలేదు, అర్థ రహితంగా చూస్తుండి పోయాడు పరంధామయ్య.

గమ్మందాపె సుందరమ్మను చూ గూడా ఎక్కడికి అని అడుగలేకపోయాడు. ఆలుగడు గుల వేసి వెనక్కు తిరిగి చూచింది, సుందరమ్మ. కొడిగట్టడానికి సిద్ధంగా ఉన్న అమ దీపం జీవన్మృతుని స్మృతిలా చీకట్లను ... దోల డానికి అనవసరంగా ప్రయాస పడుతోంది. చిన్నగా విసురుతూ కదలిపోయింది సుందరమ్మ.

చిక్కని చీకటిగర్భంలోకి బాణంలా దూసుకు పోతోంది రైలు. జుత్తు విరియబోసుకున్న దెయ్యాల్లా చెట్లు హడావిడిగా వెనక్కు పరుగులు పెడుతున్నాయి. బయటికి చూస్తూ ఆలోచిస్తోంది సుందరమ్మ. పోలయ్య అన్నట్లు లీల ఎక్కడికి వెళ్ళుంటది? దానికి మేనమామఇల్లు దగ్గర తెలియదు కూడాను. ఎక్కడుందో పిచ్చితల్లి ..

తెల్లవార వస్తోంది.

'వచ్చేది ఏ స్టేషనండీ?' ఎవరో ప్రక్క ప్రయాణీకుణ్ణి అడుగుతున్నాడు అవలిస ...

ఇప్పుడే హంసవరం దాటా వచ్చేది ఏ స్టేషనో సరిగ్గా తెలియదు. ఓపిగ్గా జ... చెప్పా డాయన.

చీకటిని చీలుస్తున్న తూరుపురేఖ పోటీ పడుతూ ముందుకు పాక్కుతోంది రైలు. నిద్రమత్తులో ... తూగుతున్నారు.

ఆ నిశ్శబ్ద వాతావరణంలో భీకరంగా అరచింది రైలు. రాజకుమారుడి చేతిలో ఒంటరిగా ఉన్న రాక్షసుడు తన్నూ నేలన పెట్టిచేసి కేక ఉంది. చెవులు చిల్లులుపడేటంత శబ్దం. పెట్టెల వాళ్ళంతా తల్లకిందులయారు. మరుక్షణంలో నిశ్శబ్ద వాతావరణం భీకరంగా మారింది. ప్రాంతం హాహాకారాలతో నిండిపోయింది. ఎక్కడ విన్నా ఏక్సిడెంట్. ఏక్సిడెంట్ అన్న మాట రెండు పెట్టెలు తల్లకిందులయాయి. కొందరు ...నవాళ్ళు. చేతులు విరిగినవాళ్ళు. స్పృహ కోల్పోయినవాళ్ళు. ...చ్చినవారి శవాలు కూడా దాటేసినవాళ్ళు. రైల్వే అధికారులు తమ కార్యరంగంలోకి ...రాదు. ఆ ప్రాంతం రణరంగంగా తయారయింది.

టికెట్ కలక్టరుకుంటా ఎవరితో చెప్తు తున్నాడు. గార్డు నిద్దురపోతున్నారో హ గేటు వేయలేదు. బండి రోడ్డుమీద నిలబె బండివా డెక్కడికో వెళ్ళాడుట. ఇంజన్ ... రకు ఎద్లు బెదిరి పట్టాలకు అడ్డంగా పరుగెత్తా. బండి నుగ్గునుగ్గయిపోయింది. ఎద్లు అప్ప కప్పుడు తప్పిపోయాయి. మీరేమీ గాభరా పడ ...డి. వెనక

# సామాన్యుడి స్వగతం

— తెన్నేల ఎలీషా

సగం చచ్చిన వాణ్ణి
నన్నింకా చంపకండి!
బ్రతుకు బొంగరంలో
చిక్కుకున్న వాణ్ణి,
నన్నింకా గింగిరాలు
త్రిప్పకండి!
జీవిత సమరంలో
చావు బ్రతుకుల మధ్య
వూగిస లాడుతూ,
జవసత్వాలు కోల్పోయిన వాణ్ణి,
మిగిలిన ఆ కాస్త జీవాన్ని
చిదిమేయకండి!

బ్రతుకు కోలాహలంలో
చీకు చింతల హాలా హాలాన్నే
ఎక్కువగా దిగమ్రింగిన వాణ్ణి,
కాకోళ విషాన్ని,
నాచే త్రావించకండి!

సతువ కోల్పోయిన
సత్తు నాణెంలా,
జీవిత సరితులో
కొట్టుకు పోతున్న వాణ్ణి,
సమస్యల సుడిగుండాల లోతుల్లోకి,
నన్ను దించకండి:
కొడికట్టిన దివ్వెలతో

మిణుకు మిణుకుమంటూ
బ్రతుకు కూడలిలో నిలుచున్న వాణ్ణి,
చిమ్మ చీకట్ల నెగళ్ళ లోగిళ్ళలోకి,
నన్ను నెట్టేయకండి!
నా బ్రతుకు బరువునిలా

నన్నే మోయ నివ్వండి!
సగం పైగా చచ్చినవాణ్ణి,
నన్నింకా చంపకండి!

వచ్చే ట్రెయిన్‌లో అంతా వెళ్ళిపోవచ్చు.

ఏక్సిడెంటుకు గురయినవాళ్ళ సంగతేంకావాలి?

రైల్వే సిబ్బంది ఈపాటికి వచ్చేస్తూ ఉండాలి. ఫస్టు ఎయిడ్ అయిన తరువాత ఆశ ఉన్నంత వరకూ హాస్పిటల్‌లో జాయిన్ చేస్తాం.

కళ్ళు విప్పింది సుందరమ్మ. అంతా అయోమయంగా వుంది. పైన సీలింగ్ ఫేన్ గిర్రున తిరుగుతోంది... ఇదేమిటి? మంచంమీద పడుకున్నాను? ఇక్కడికెలా వచ్చానబ్బా? ప్రక్కకు తలతిప్పింది సుందరమ్మ. తన ప్రక్క చాలా మంచాలున్నాయి. చాలామంది పడుకున్నారు. నాలుగైదు ట్యూబ్‌లైట్లు దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి. అది 'హాస్పిటల్' అని గుర్తుపట్టింది సుందరమ్మ. తల విపరీతంగా నొప్పెడుతోంది... తలకు కట్టుకట్టి వుంది. నేనిక్కడికి ఎలావచ్చాను? ఆమె ఎంత సమన్వయపరచుకున్నా అర్థం కాలేదు. ఆమె ఆలోచనలు ఒకచోట నిలకడగా నిలవటం లేదు. ఆమె దృష్టిలో హటాత్తుగా లీల మెదిలింది. ఆమె మనస్సును ఎవరో తొలచినట్లయింది. గుబులుగా లేచికూర్చుంది. నెమ్మదిగా బయలుదేరింది.

ఏవో కేసులు వచ్చినట్లున్నాయి. ఎవరి హడావుడిలో వాళ్ళున్నారు. ఎవరూ గమనించలేదు. చెంగు ద్వారమిదికి లాక్కుంటూ ముందుకు సాగిపోయింది సుందరమ్మ.

ఆకాశం మేఘావృతమై ఉంది. గేటుదాటి బయటకు వచ్చిన సుందరమ్మ తృప్తిగా ఊపిరి పీల్చుకుంది. ఎదురుగా వున్న రోడ్ల వెంట నడవ నారంభించింది. పోను పోను కొండ దిగుతున్నట్లుగా అనిపించింది. లీలకు జారుడు బల్లంటే ఇష్టం సుమా. హటాత్తుగా తట్టిందామెకు. నిలకడలేని ఆలోచనలు పలు విధాలుగా సాగుతున్నాయి. పరధ్యానంగా నడుస్తోంది సుందరమ్మ. ఎదురుగుండా హోరుమనే సముద్రము. సముద్ర గర్భంలోకి చొచ్చుకు పోతున్నాననే భావం ... రివ్వుమంటూ ఒణుకు పుట్టించే చలిగాలి. రోడ్డు వాలుతిరిగింది సుందరమ్మ. సన్నగా చినుకులు ప్రారంభమయ్యాయి.

ఎదురుగుండా భూతంలా దూసుకు వస్తోంది లారి, అల్లకల్లోల మయిన స్థితికి తోడు సముద్రపు హోరు. ఆమె పరధ్యానంగా సాగిపోతోంది. యమదూతలా దూసుకు వచ్చే ఆలారీ ఆమె పరధ్యానాన్ని పరామర్శించింది... పర్యవసానంకీచుమంటు రోదచేస్తు ఆగిపోయింది. కెవ్వు మన్న కేక అందులో లీనం అయిపోయింది.

డ్రైవర్ నాటుసారా మత్తు దిగిపోయింది క్రిందకు దిగాడు.

అతడితోపాటు మరో ఇద్దరు క్లీనర్లు కూడా దిగారు.

...టి రక్తపు మడుగులో ఆమె. కన్ను చెదరిపోయింది. అతడిలోని మానవత్వం తాలూకు ప్రేరణే అయిఉండవచ్చు. ముందుకు వంగి చూచాడు.

ఏమయింది గురూ?

అడ మనిషిరా...అయిపోయింది.

ఏమి చెయ్యాలిప్పుడు? ఇది అతని బుర్రలో ఉదయించిన ప్రశ్న.

ఏందాలోచిస్తున్నవ్? తొరగా బండెక్కు. పోదాం. ఇక్కడుంటే పెమాదం. అప్రుతః

ధ్వనించిందా గొంతు.

నేను అదే ఆలోచిస్తున్నా. ఇప్పుడేగా ఎ గాళ్ళదగ్గర చేతులు దులుపుకొస్తున్నాం. ఎనకాలే బయలు దేరారు. వచ్చేస్తుండాల. ఈ పోయేవాళ్ళు. ఇటొచ్చేకార్లు ఏమిలేవు. రహ చెబుతున్నట్లున్న అతడి గొంతులో విచారం పోటీలు పడ్డాయి.

దూరంగా లైట్లు కనబడ్డాయి. పైనున్న కంగారుగా క్రిందికి దిగాడు. మీరంతా ఎక్క తొందరగా, అంటూనే సుందరమ్మ శరీ భుజంపై వేసుకుని, గబగబా రోడ్డుదిగి, రాళ్ళను దాటుకుంటూ దిగి. సముద్ర గర్భ వడి వడిగా సాగిపోయాడు. ఆమెనూ. తాలూకు గుర్తులనూ సముద్రుడిలో కలిపి తిరిగాడు. స్టార్ట్ చేసివున్న లారీ ముందుకు దూ పోయింది.

ఈ యమకింకరులను చూచి గడగడా లాడి పండరాళ్ళు. జరిగే అక్రమాలకు సాక్షి కానీ చెప్పేందుకు నోరులేదు. కార్చేందుకు కన్నీ లేవు. మౌనంగా రోదిస్తూ ఉండిపోయాయి.

* * *

అరె! ఆ మరుక్షణంలోనే ఎవరో అక తల్లాడుతున్నారే! ఎవరై ఉండాలి?

రేగిపోయిన జుత్తు. లోతుకుపోయిన కళ్ళు ఆకలితో పరితపించే ఆ పసిప్రాణం... అది కదూ, తప్పక లీలే అయివుండాలి.

అబ్బ దాహం... ఇప్పుడు మంచినీళ్ళె ఇస్తారు? అన్నంతిని ఎన్నిరోజులయింది? అ ఎవరూ కానీ మంచినీళ్ళైనా ఇవ్వలేదు. హోటల్ వాడయితే లోపలికొక్కడా రానీయలే బయటనుండే గెంటేశాడు. ఈ దాహం ఆప టం చాలా కష్టంగా ఉంది. ఈ నూళ్ళో అ చెరువులే కనిపించటంలేదు. అమాయకంగా ఆ లిస్తోంది లీల.

దీన్నేకాబోలు సముద్రం అంటారు. అప్ప రెండుసార్లు వచ్చింది.

నీళ్ళు చాలాఉన్నాయి. ఎందుకో దిగాలం భయం వేసింది, ఇంక నిగ్రహించుకోవటం క అన్పించింది, ముందుకు అడుగు వేసింది. ఆ దానికి తోడు దాహం, రెండూ కలిసి భయా జయించాయి,

సముద్రపు హోరులో గడ గడమంది లీ దూరంగా నుంచుని ముందుకు చేతులు చాచిం చేతినిండా నురుగు తప్ప ఏమీ రాలేదు. ఆత్ర ఇంకొంచెంముందుకు వెళ్ళింది లీల... దోసి నీళ్ళు తళ తళ లాడేయి, అది దానికంటె మెరు కావచ్చు.

పులి పంజాలా విజృంభించిందో కెరటం, వె కిల పడిపోయింది లీల, నోటిదగ్గర నీళ్ళతో కు నాలిక తడి కాలేదు, ప్రవాహపు ఉధృతంలో గిల గిలా మడింది, నీళ్ళు...నీళ్ళు... ఎటుచూ నీళ్ళు ఉక్కిరి బిక్కిరి అయింది. నేల అంద లేదు, నిస్సహాయంగా రెండుక్షణాలు గాలి ఆడాయి చేతులు... మరుక్షణంలోని చేతికి ఏ తగిలింది, రెండు చేతులతో గట్టిగా పట్టుకుంది లీల,

మరునాడు బీచ్‌లో చాలామంది గుమిగూడారు. రెండు శవాలు ఒడ్డుకు పడ్డాయట. పోలీసులు చాలా శ్రద్ధగా పరిశీలిస్తున్నారు,

ఇదరూ తల్లి, పిల్ల అయి వుండవచ్చు...తల్లికి బాగా దెబ్బలు తగిలిన గుర్తులున్నాయి. పిల్ల తల్లిని కౌగలించుకొని ఉంది. ఇది ఎలా సంభవించింది? ఏమయి వుంటుంది? అందరి బుర్రలను తొలచే ప్రశ్నయిది.

కానీ ఆలోచించి చూచిన ప్రతి మనిషికీ కన్పిస్తుంది ఆ పిల్ల ముఖంలోని సంతృప్తి. తల్లికౌగిలిలోని ఆనందాన్ని రుచిచూచిన సంతృప్తి కావచ్చు. తల్లిని చేరుకున్నాననే ఆనందం కావచ్చు.

కానీ... ఆమె ... ఆమె ముఖంలోని భావాలు అనూహ్యం. గుర్తించడానికి వీలులేకుండా వెలిగిపోయిన ఆమె ముఖంలోని భావాలు 'అనూహ్యం'.

★

# స్త్రీ పురుషుల మధ్య పోటీ కాదు

[39 వ పేజీ తరువాయి]

అయితే ఆ పరిహారం దైవదత్తం కాదు. ప్రకృతి దత్తం

స్త్రీ పురుషుల సంఖ్యాప్రమాణం ఏ కారణం చేతనయినా ఎగుడు దిగుడు అయితే దానిని సరిదిద్దేది ఒకటుంది.

అంటే. ఆదాం అవ్వలమధ్య వారి ఉమ్మడి సౌఖ్యానందాల కోసం పరిణామగతిలో స్త్రీపురుష సంఖ్యాప్రమాణం నిర్ణయించబడి పోయింది, ఇక్కడ ఒకరి ఎక్కువ తక్కువల సమస్య లేదు. జీవితంలో వారిద్దరూ విభిన్న జీవక్రియల్ని నిర్వహిస్తారు. ఒకరి గుణలక్షణాలకు రెండోవారు తమ గుణలక్షణాలను తోడు చేయడంలోనే వారు మనగలరు. మారుతున్న ప్రపంచంలో పెంపొందగలరు.

స్త్రీపురుషుల మధ్య వుండే న్యాయశాస్త్రగతమైన సమానత్వాన్నీ. జీవగతసమానత్వాన్నీ ఒకటిగా భావించకూడదు. శారీరక - మానసిక లక్షణాలలో స్త్రీపురుషుల మధ్య భేదం వుంది. మానవజాతి పరిణామగతిలో వారి వారికిగల పాత్రలనుబట్టి స్త్రీపురుషుల శారీరక, మానసికనిర్మాణం విభిన్నం, వారి ఆసక్తులూ, అభిరుచులూ భిన్నం.

జీవజాతియొక్క మూల లక్షణాలను నిలకడగా వుంచవలసిన అవసరం. స్త్రీలను అధిక పరిపక్వ పరిస్థితిలో. ఆనాడు వున్న పరిస్థితులను అధికంగా సరుకొగలదానినిగా చేస్తోంది.

ఈ విషయంలో స్త్రీలమధ్య పోలికలు ఎక్కువ. సామాన్యత అధికం. మానవుల మూలలక్షణాల పాఠం వారిలో అధికంగా కేంద్రీకరించివుంది. ఇంక మగవాడు, తనపాత్రకు అనుగుణంగా వైయక్తికవైవిధ్యం అధికంగా కలిగివుంటాడు. ప్రత్యేకత అధికం. పరిసరాల మార్పుల ప్రభావానికి ఇతడే లోనవుతాడు.

అందుచేత స్త్రీ పురుషులమధ్య సామాజిక జీవితంలో పోటీ ప్రతిస్పర్ధా వుండకూడదు. జీవితంలో ఉభయులూ నిర్వహించే పాత్ర భిన్న. పరిణామగతిలో దాని కర్తవ్యానికి అనుగుణంగా దాని ప్రత్యేకతలున్నాయి సర్వ సౌభాగ్యంకోసం వాళ్ళు ఒకరికొకరు వత్తాసు. సూత్రీకరించి చెప్పాలంటే మగవాడు పరిస్థితి ఏ విధంగావున్నా, ప్రప్రథమంగా చేసే పనినికూడా బాగా చేస్తాడు. స్త్రీ ఒకమారు పని జరిగిపోయి, దాని నమూనావుంటే ఆ పనిని అత్యుత్తమంగా చేస్తుంది. ఉదాహరణకి మగవానికన్న స్త్రీ రెట్టింపువేగంతో మాట్లాడుతుందనీ, మాటలకూర్పుకు వేగంగా ప్రతిస్పందించడంలో మగవానికి ఈడుకాదనీ అందరికీ తెలిసిన సంగతి.

ఆ విధంగా చూసినప్పుడు స్త్రీ పురుష మనస్తత్వాలలోగల భేదం అర్థం అవుతుంది. వృత్తుల నభిమానించడంలో ఇద్దరికీవున్న తేడా తెలుస్తుంది. ఇన్వెంటర్స్‌లో, నిర్మాతలలో మగవాళ్ళు ఎక్కువ. విద్యుత్తులో వారిదే అధిక సంఖ్య (అమెరికాలో 95 శాతం. సోవియటులో 60 శాతం). కాని పరిపక్వత అధికం కావలసిన వృత్తులలో స్త్రీలది ఆధిక్యత. వైద్యం (సోవియటులో 74 శాతం), ఉపాధ్యాయ (71 శాతం), గడియారాలు, ట్రాన్సిస్టర్లు మొదలైనవాని ఉత్పత్తిలో, వాగ్గేయకారులలోకన్న గాయకులలో స్త్రీల సంఖ్య అధికం.

ఇందులో ఎవరు ఎక్కువ? ఎవరు తక్కువ?

అసలు ఆ ప్రశ్నకే అర్థం లేదు. సామాజిక వ్యవహారాలలో ఈ భేదాల్ని సమాజం బాగుకోసం, స్త్రీలూ, పురుషుల కొరకు ఉపయోగించడం నేర్చుకోడం ముఖ్యం. పోటీద్వారాగాక, సహకారంతో వారు తమ సామర్థ్యాలను పూర్తిగా, విశదంగా, కుటుంబంలో, ఉత్పాదక, సామాజిక జీవితంలో అధిక సంతృప్తికరంగా కనబరచగలుగుతారు.

★

## డిజైన్



పి. లలితకుమారి, తోటవాడ.